నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 05, నవంబర్ 2023 పేజీలు: 04



# గడపగడపకూ కాంగ్రెస్

## సింగరాజుపల్లి, బంజరలో యశస్విని రెడ్డి ప్రచారం

దేవరుప్పుల (నేటి ఫోకస్ న్యూస్) నవంబర్ 04:

**మండల కేంద్రంలోని** సింగరాజుపల్లి, బంజర గ్రామంలో "గడప గడపకు కాంగ్రెస్" కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి అభ్యర్థి యశస్విని రెడ్డి పాల్గొన్నారు. సింగరాజుపల్లిలోని దళిత వాడలో మొదలయిన కార్యక్రమం బీసీ కాలనీ, లంబాడా గిరిజన కాలనీ మీదుగా అల్లూరి విగ్రహం వద్దకు చేరుకొని అక్కడ ఏర్పాటు చేసిన సభలో యశస్విని రెడ్డి ప్రసంగించారు.బీఆర్ఎస్ పార్టీ అన్ని కులాలను మోసం చేసిందని,బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ప్రజలు మోసపోయారని చెప్పారు. పాలకుర్తిలోని అనేక గ్రామాల్లో, తండాల్లో కనీస మౌలిక సదుపాయాలు కూడా ఎర్రబెల్లి దయాకర్ రావు కల్పించలేదని, విద్య, వైద్యం, తాగు నీరుకు జనాలు పదుల కిలో మీటర్ల దూరం నడిచి వెళ్లాల్సిన దుస్థితి నెలకొన్నదని వారు తెలియజేసారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాహుల్ మిగతా 2లో..







## కాంగ్రెస్‌లో రోజురోజుకు పెరుగుతున్న చేరికలు

2వ పేజీలో..

## పాలకుర్తిలో బీఆర్ఎస్‌కు బిగ్ షాక్...



### కాంగ్రెస్ గూటిన ముఖ్య నేత కాకిరాల హరి ప్రసాద్

పాలకుర్తి, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 5:

**డిసిసిబి డైరెక్టర్** వరంగల్,తొర్రూర్ పిఎసిఎస్ చైర్మన్, ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్య అనుచరుడు కాకిరాల హరి ప్రసాద్ రావు, హైదరబాద్ లో రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు వీరితో పాటు రాగన్న గూడెం సర్పంచ్, రాయపర్తి మండల సర్పంచ్‌ల మిగతా 2లో..



# గడపగడపకూ కాంగ్రెస్..

(మొదటిపేజీ తరువాయి..)

గాంధీ, రేవంత్ రెడ్డి ప్రకటించిన ఆరు గ్యారంటీలు పథకాలు అమలు చేస్తామని, హస్తం గుర్తుకు మన ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని అత్యంత భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు.ఈ సందర్భంగా సింగరాజుపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు తొంట శంకరయ్య తో పాటు దాదాపు 50 మంది బీసీ మహిళలు పృథ్వి రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.సింగరాజుపల్లిలో కార్యక్రమం అనంతరం బంజర గ్రామంలో జరిగిన గడప గడపకు కాంగ్రెస్ యాత్రలో యశస్వినీ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెద్ది కృష్ణమూర్తి, గ్రామ పార్టీ అధ్యక్షులు కొండ మల్లారెడ్డి, నాయకులు నల్ల యాదగిరి, అటికం ఎల్లయ్య, చిన్న మల్లారెడ్డి, చింతల శ్రీను, మేకపోతుల నర్సింహా, తాళ్లపెల్లి వేణు, జోగు నర్సయ్య, బంజర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామ్ చందర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.





## పాలకుర్తిలో బీఆర్ఎస్‌కు
# బిగ్‌షాక్..





(మొదటిపేజీ తరువాయి..)

ఫోరం అధ్యక్షుడు రెంటాల గోవర్ధన్ రెడ్డి, ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారస్థుడు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, ఊకల్లు సర్పంచ్ కుంచారపు హరినాథ్, సోమరం సర్పంచ్ తమ్మడపల్లి సంపత్, తొర్రూర్ బీఆర్ఎస్ యూత్ మండల ప్రెసిడెంట్ కేశవ్ యాదవ్, బీఆర్ఎస్వి తోర్రూరు మండల ప్రెసిడెంట్ మేడి రాకేష్ గౌడ్, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు పున్నం మధు, మునిగేటి దర్గయ్య, మునిగేటి హుస్సేన్, తాటికాయల రాజు, మునిగేటి యశ్వంత్, ముఖ్యనాయకులు, కార్యకర్తలు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు.

# కాంగ్రెస్‌లోకి రోజురోజుకు పెరుగుతున్న చేరికలు

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్) నవంబర్04:** కాంగ్రెస్ అధిష్టానం పాలకుర్తి నియోజకవర్గం అభ్యర్థిగా అనుమాండ్ల యశస్విని రెడ్డి ప్రకటించడంతో కార్యకర్తల్లో నూతన ఉత్తేజం మొదలు కావడంతో ఆ పార్టీకి ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన వారితో కాంగ్రెస్ పార్టీలో చేరికలపర్వం మొదలైందని విశ్లేషకులు అంటున్నారు.ఏ గ్రామానికి వెళ్ళిన ఏ ఇంటిని పలకరించిన కాంగ్రెస్ ను గెలిపించడానికి తమ మద్దతును తెలుపుతున్నారు.సేవ దృక్పథం గల వ్యక్తి రాజకీయాలలోకి రావడంతో రాజకీయాలలోకి రాకముందు చేసిన సేవకంటే అధికారంలోకి వస్తే ఇంకెంత సేవ చేస్తుందోనని ప్రజలు ఆదరించి ఆశీర్వదించి యశస్విని రెడ్డిని గెలిపించేందుకు విశ్వసిస్తున్నారు.గెలిచే అవకాశాలు మెండుగా ఉన్నట్లు సమాచారం కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులై తొర్రూర్ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా యూత్ నాయకుడు ముద్దసాని సురేష్, పాలకుర్తి నియోజకవర్గం యువజన విభాగం ఉపాధ్యక్షులు సాయి ముఖేష్,పట్టణ యువజన విభాగం అధ్యక్షులు బాసనబోయిన మురళి, ఎస్సీ సెల్ కార్యదర్శి అల్లం జంపాలు, కిష్టాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,అలాగే రాయపర్తి మండలం కేశవపురం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ కార్యకర్తలు ఆపార్టీని వీడి పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.



# కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న సీపీఐ నాయకులు



**తొర్రూర్, (నేటి ఫోకస్న్యూస్) నవంబర్ 04:** మండల పరిధిలోని అమ్మపురం గ్రామానికి చెందిన సిపిఐ మాజీ పాలకుర్తి నియోజకవర్గం కార్యదర్శి ముద్దం మహబూబ్ రెడ్డి ఆధ్వర్యంలో 60 మంది నాయకులు కార్యకర్తలు ఆ పార్టీని వీడి పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అమ్మపురం 12వ వార్డు సభ్యుడు కోటగిరి సంతోష్ గౌడ్, మూడవ వార్డు సభ్యుడు గూడెల్లి సైదులు,దాసరి పులిందర్ రెడ్డి, బానోతు నరసింహ,జనగం బిక్షపతి తదితరులు చేరిన వారిలో ఉన్నారు..అనంతరం ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రవేశపెట్టబోయే ఆరు గ్యారెంటీ హామీ కార్డులను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని సూచించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు సంయుక్తంగా మాట్లాడుతూ ఝాన్సీ యశస్విని రెడ్డి నాయకత్వంలో పాలకుర్తిలో అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కలిసికట్టుగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, అమ్మాపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు జూలూరి జగన్, ,సీనియర్ నాయకులు కాందాడి అచ్చిరెడ్డి, ఏనుగంటి సత్యనారాయణ,గూడెల్లి సోమ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఎర్రబెల్లి కాన్వాయ్ తనిఖీ

## పోలీసులకు సహకరించిన మంత్రి..





**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్) నవంబర్ 04:** రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కాన్వాయ్ ని మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణం పాల కేంద్రం కూడలి వద్ద పోలీసులు తనిఖీ చేశారు. ఎన్నికల నిబంధనలను అనుసరించి పోలీసులకు మంత్రి ఎర్రబెల్లి పూర్తిగా సహకరించారు. మంత్రి వాహనంతో పాటు ఆయన వెంట ఉన్న ఇతర వాహనాలను సైతం పోలీసులు చెక్ చేశారు. వెంట ఏమైనా డబ్బు ఉందా? ఎంత ఉంది? అంటూ ఆరా తీశారు. తమ వాహనం మొత్తం, వెంట ఉండి మరీ, పోలీసులకు చూపించారు. సునిషిత పరిశీలన తర్వాత తమకు సహకరించిన మంత్రికి వారికీ ధన్యవాదాలు తెలిపారు.

# విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నుల పంపిణీ



**తొర్రూర్,(నేటి ఫోకస్ న్యూస్) నవంబర్ 04:** విశ్రాంత ఉపాధ్యాయులు జి.సత్య రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మండల పరిధిలోని గోపల గిరి గ్రామ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి సెంటర్ లకు చెందిన 60 మంది విద్యార్థిని విద్యార్థులకు విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పెన్నులు నోటుబుక్కుల పంపిణీ చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు ఇట్టే సోమారెడ్డి, కార్యదర్శి ఎం డి యాకూబ్, కోశాధికారి చెన్నోజు విజయకుమార్, అసోసియేట్ అధ్యక్షులు కోటయ్య, జిల్లా కార్యదర్శి వి.రాజలింగం, వీరభద్రం,ఉపాధ్యాయులు రమేష్ హెచ్ఎంపీ స్వామి పాల్గొన్నారు.



# నేడే ఖమ్మంకు సీఎం కేసీఆర్

## మంత్రి పువ్వాడ గెలుపు కోరుతూ ఎన్నికల సభ ఏర్పాట్లు పూర్తి చేసిన గులాబీ శ్రేణులు

**ఖమ్మం (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 04:** ఈ నెల 5వ తేదీన ఎస్ ఆర్ బీజీ ఎన్ ఆర్ కళాశాల మైదానం నందు నిర్వహించనున్న కేసీఅర్ ప్రజా ఆశీర్వాద సభా ఏర్పాట్లను రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధు, ఎన్నికల సమన్వయకర్త చైర్మన్ ఆర్ జ సీ కృష్ణ ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయా ఏర్పాట్ల పనులను మంత్రి పువ్వాడ పరిశీలించారు. వేదిక, సీటింగ్, పార్కింగ్, సభకు వచ్చి వెళ్ళే మార్గం, ప్రజలు కిక్కిరిసిపోకుండా ఉండేందుకు విశాలమైన మార్గం తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, తోపులాటలు లేకుండ తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందిని కోరారు. మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార, డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, ఏఎంసీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, జహీర్ అలీ, టౌన్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, సుడా చైర్మన్ విజయ్ కుమార్, కార్పొరేటర్లు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు ఉన్నారు.






# బీఆర్ఎస్‌కు బిగ్ షాక్!

- పార్టీ మండల ఉపాధ్యక్షులు వెంపటి రవి కాంగ్రెస్‌లో చేరిక
- ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడితో పాటు మరికొన్ని కుటుంబాలు
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 04:** పాలేరు నియోజవవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి పార్టీకి చెందిన నేతలు షాక్‌ల మీద షాక్ లు ఇస్తూ వస్తున్నారు. తాజాగా ఇటీవల ఆ పార్టీకి రాజీనామా చేసిన మండల ఉపాధ్యక్షులు వెంపటి రవి, ఎస్సీ సెల్ రూరల్ మండల ఉపా ధ్యక్షులు వడ్లకుండ భుజంగరావుతో పాటు వరంగల్ క్రాస్ రోడ్, ఎదులాపురం గ్రామా లకు చెందిన ఆ పార్టీ నాయకులు మెట్టి వీరయ్య, పొ న్నం రాము, మాతంగి వినోద్, కొక్కురాజు, వెం పటి వీరయ్య, వెంపటి నర్సింహా రావు, గంధం నాగేశ్వరరావు, వేర్పుల వీరయ్య, ఏపూరి ఉపేందర్, గుండె పూడి భాస్కర్, నూనె ఉమేష్, జూశె ట్టి విజయలక్ష్మి, కొనకాల అప్పారా వుతో పాటు సుమారు 150 కు టుంబాలు కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఎదులాపురం గ్రామశాఖ అధ్యక్షుడు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. ఈ కార్యక్రమంలో టీపీసీసీ నాయకులు రాయల నాగేశ్వరరావుతో పాటు పలువురు నాయకులు, స్థానిక ప్రజా ప్రతిని ధులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

